ప్రజాజ్యోతి ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం | 25 | మే | 2025 | పేజీలు: 3



పోడు భూముల్లో పంట సాగు చేస్తున్న రైతులను

# ఇబ్బంది పెడితే సహించం

కవ్వాల్ టైగర్ జోన్‌లోని చెక్ పోస్టులను ఎత్తి వేయాలి
భారీ వాహనాలకు అనుమతులు ఇవ్వాలి
ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే తిరుగుబాటు చేస్తాం
3ఫేస్ కరెంట్ కు అనుమతులు ఇవ్వాలి
అభివృద్ధి పనులకు అడ్డుకుం టే సహించబోము
అటవీ శాఖ అధికారులపై ఆగ్ర హం వ్యక్తం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)** అటవీ శాఖ అధికారులు అ మాయక ఆదివాసీ ప్రజలతో పాటు ఎస్సీ, బిసి, మైనారిటీ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైందని కాదని, లే దంటే తిరుగుబాటు తప్పదని ఖానాపూర్ నియోజకవర్గ శా సనసభ్యులు వెడ్మ బొజ్జు పటే ల్ స్పష్టం చేశారు. హైదరాబా దు లోని రాష్ట్ర సచివాలయం లో జిల్లా ఇంచార్జి,అటవీ శాఖ మంత్రులు సీతక్క, సురేఖ అ ధ్యక్షతన జరిగిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎ స్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ ప్రజ లను అటవీ శాఖ అధికారులు ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎసి రూము ల్లో విధులు నిర్వహిస్తు క్షేత్ర స్థా యిలో ఉన్న అధికారులను పావులుగా వాడుకొని ప్రజలకు ఇబ్బందుల చేయడం సమంజసం కాదని అన్నారు. క్షేత్రస్థా యిలో వెళ్లి సమస్యలు చూసి వాటి పరిష్కారానికి కృషి చే యాలని సూచించారు.ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం లో మంజూరైన బోరు బావుల ను వేయడానికి తప్పని సరిగా అనుమతులు ఇవ్వాలన్నారు. కవ్వాల్ టైగర్ జోన్ లో భారీ వాహనాలకు సైతం అనుమతు లు ఇవ్వాలని అన్నారు. అటవి నే నమ్ముకొని జీవనాన్ని కొన సాగిస్తున్న ఆదివాసీలను ఇ బ్బందులకు గురి చేస్తే ప్రజలే తిరుగుబాటు చేస్తారని స్పష్టం చేశారు.వెదురు, బీడీ ఆకు తో జీవనాన్ని గడిపే ఆదివాసుల కు ఇబ్బంది పెట్టోదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమ లు చేస్తున్న 3 ఫేస్ కరెంటుతో పాటు సిసి రోడ్డు,ఇందిరమ్మ ..మిగతా 2లో



## నకిలీ విత్తనాలు వచ్చేశాయ్

ఒరిజినల్ ముసుగులో నకిలీ
గ్రామాలే లక్ష్యంగా వ్యాపారం
పట్టించుకోని పాలకులు
తీవ్రంగా నష్టపోతున్న రైతులు
2

రేపటి జిపిఓ పరీక్షకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి

అదనపు కలెక్టర్
కిషోర్ కుమార్
2



## శిక్షణ ఒక మధుర జ్ఞాపకంగా...




నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే24 ( ప్రజాజ్యోతి ). ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు గత 15 రోజులుగా కొనసాగుతున్న మొదటి రెండో విడత శిక్షణ శనివారం ముగిసాయి. మొదటి విడత 13వ తేదీ నుండి 17 వరకు రెండో విడత 20 నుండి 24 వరకు పూర్తయ్యాయి శిక్షణలో భాగంగా ఆయా విషయాల వారీగా బోధనాభ్యాసన మెలకువలను సాంకేతిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరుచుకున్నారు. దీనికి తోడు జిల్లాలోని నలుమూలల నుండి హాజరైన విషయ వారీగా ఉపాధ్యాయులు శిక్షణ మధుర జ్ఞాపకాలను పదిలంగా ఉంచుకోవడానికి గ్రూపుల వారీగా ఫోటోలు దిగారు .తమకు కేటాయించిన కోర్సు డైరెక్టర్లు ఇన్చార్జీలు విషయాల వారీగా ఆర్పీలు ఈ ఫోటోను ఓ మధుర జ్ఞాపకంగా పదులపరుచుకుంటామని చెప్పారు.

## ఏసీబీకి చిక్కిన కడం సర్వేయర్ పవర్ ఒమాజీ



**కడం మే 24 (ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలోని కడం మండలానికి చెందిన సర్వేయర్ పవర్ ఒమాజి శనివారం రెడ్ అండ్ గా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు కడెం మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన ఓ పంట భూమి తండ్రిమరణానంత మార్పిడి కి సర్వేయర్ గూగులవత్ ప్రభాకర్ అనే గిరిజన రైతు సర్వేయర్ ను ఆశ్రయించగా 20 వేల రూపాయల డబ్బులు డిమాండ్ చేశారు దీంతో ఏసీబీ ని ఆశ్రయించిన ప్రభాకర్ లంచం డబ్బులు చెల్లిస్తుండగా సర్వేయర్ ను పట్టుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు

## ఈనెల 27న ఇచ్చోడలో ఆర్టీసీ ఆధ్వర్యంలో దివ్యంగులకు డిస్కౌంట్ మేళా

**ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో గల స్థానిక ఆర్టీసీ బస్టాండ్ లో ఈనెల 27 న ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో వారిఆధ్వర్యంలోదివ్యాంగులకు డిస్కౌంట్ మేళా నిర్వహించ నున్నట్లు ఆదిలాబాద్ డివిజన ల్ అధికారిని (డిఎం) ప్రతిమా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దివ్యాంగులు గతం లో బస్సు పాస్ తీసుకున్న వా రైతే 50 రూపాయలు చెల్లించి ఈ మేళాలో ఇక్కడే రేనివల్ తీసుకోవచ్చని, కొత్త వారైతే (ఇ ప్పటివరకు డిస్కౌంట్ పాస్ తీ సుకొని వారు) మేళాకు ఆధా ర్ కార్డు జీరాక్స్ కాపీ, సదరం సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, పాస్ ఫోటో, 50 రూపాయలు చెల్లిం చి డిస్కౌంట్ పాస్ తీసుకుంటే సంవత్సరం వరకు 50 శాతం డిస్కౌంట్ బస్ చార్జీలతో ప్ర యాణించే చక్కటి అవకాశం ఉందని అన్నారు.ఈ నెల 27 న జరగబోయే దివ్యాంగుల డి స్కౌంట్ మేళా కు దివ్యాంగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ అ వకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆదిలాబాద్ డీఎం ప్రతిమా రెడ్డి కోరారు.

## రేపటి జిపిఓ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్


**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే24 ,( ప్రజాజ్యోతి ).** జిల్లా కేంద్రంలో రేపు నిర్వహించనున్న గ్రామ పాలన అధికారుల నియామక పరీక్షకు అవసరమైన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ శనివారం ఒక ప్రకటన తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చాణక్య హై స్కూల్ (రెడ్డి ఫంక్షన్ హాల్ సమీపంలో) లో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెల్‌ఫోన్ సహా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తప్పనిసరిగా తీసుకురావాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

## పోడు భూముల్లో పంట సాగు చేస్తున్న రైతులకు ఇబ్బంది పెడితే సహించం

మొదటి పేజీ తరువాయి...

ఇండ్లు పనులకు అడ్డు కోవద్ద న్నారు. అల్లంపల్లి, వాయిపేట, అంకేనారాయధరీ లాంటి అట వీ గ్రామాల్లో రోడ్డు సౌకర్యాల ను మెరుగు పరిచేందుకు ప్రభు త్వం కసరత్తు చేస్తోందని, అభి వృద్ధి పనులను అడ్డు కోవద్ద న్నారు. అటవీ శాఖ అధికారు లు అమాయక ప్రజలను ఇ బ్బంది పెడితే సహించమని, తిరుగుబాటు చేస్తామని అన్నా రు. ఈ కార్య క్రమంలో ఎమ్మె ల్యేలు, ఎమ్మె ల్సీలు, అటవీ శాఖ ఉన్నత అ ధికారులు, త దితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు వచ్చేశాయ్



**ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లాలో నకిలీ విత్త నాలు పెద్ద మొత్తంలో స్వై ర విహారం చేస్తున్నాయి. అధి కారుల నిర్లక్ష్యం అసమర్థత వల్ల వ్యాపారులు విచ్చల విడి గా దండుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రా రం భంలోనే రైతులను నిండా ముంచేందుకువ్యాపారులు సి ద్ధమవుతుంటారు. రైతులను దగా చేస్తూ పెద్ద మొత్తంలో దో చుకుంటున్నారు. గత కొంతకా లం నుంచి జిల్లాలోని మారు మూల గ్రామీణ ప్రాంతాలే ల క్ష్యంగా నకిలీ విత్తనాల వ్యాపా రం జోరుగా సాగుతోంది. అనేక మంది వ్యాపారులు గుట్టుచ ప్పుడు కాకుండా పెద్ద మొత్తం లో గ్రామీణ ప్రాంతాల్లో డంపిం గ్ లు ఏర్పాటు చేసుకొని సీజ న్ ప్రారంభం కాగానే మెల్లి మెల్లి గా వెలికి తీస్తున్నారు. వ్యాపా రులు ఒక పథకం ప్రకారం ఈ నకిలీ విత్తనాలను విక్రయిస్తు న్నారు. ముందుగానే ఈ విత్త నాలు ఎలా విక్రయించాలో ని ర్ణయించుకుని, ఒక ప్లాన్ ప్రకా రం ముందుకు పోతూ లక్షల రూపాయలు గడిస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే వర్షాలు కురవడంతో రైతులు విత్తనాలు విత్తడం లో బిజీగా ఉంటారు. అది గ్రహించి వ్యా పారులు ఇదే పనిలో పనిగా రైతులకు నకిలీ విత్తనాలను అంట గడుతున్నారు. అవకా శం కోసం ఇంతకాలం వేచి చూ సిన వ్యాపారులు వర్షాలు ప్రా రంభం కాగానే నకిలీ విత్తనాల ను రంగంలోకి దించారు. పెద్ద మొత్తంలో నకిలీ విత్తనాల వ్యాపారం జరుపుతున్నారు. లక్షలాది రూపాయల సంపాద నే లక్ష్యంగా రైతులను నిలు వు నా దోచుకుంటున్నారు. ము ఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంతో పాటు ఇచ్చోడ, గుడిహ త్నూర్, నేరడిగొండ, బజార్ హ త్నూర్, ఇంద్రవెల్లి, బోథ్, ఉ ట్నూర్, జైనూర్, సిర్పూర్ (యు) లింగాపూర్, సిరికొండ, తదితర ఆదివాసి గిరిజనులు ఎక్కువ గా నివసించే ప్రాంతా లలో ఈ నకిలీ విత్తనాల వ్యా పారం విచ్చల విడిగా కొనసా గుతోంది. ఈ నకిలీ విత్తనాల ను అమాయక పేద రైతులకు అంట గడుతున్నారు. ఉద్దెర రూపంలో కొందరు వ్యాపారు లు ఈ నకిలీ విత్తనాలను అం ట గడుతుండగా మరికొందరు ఒరిజినల్ ముసుగులో అసిలీ విత్తనాలు అంటూ, అతి తక్కు వ ధరకు అంటూ, రైతులను భుకాయించి నకిలీ విత్తనాల ను అంట గడుతున్నారు. ఏజె న్సీ మండలాలలోని అనేక మా రుమూల గ్రామీణ ప్రాంతం లో ఈ నకిలీ విత్తనాల వ్యాపారం బహిరంగం గా జరుగుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం వల్ల అనేకమంది రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉం టారు. దీనిని ఆసరాగా చేసుకు ని వ్యాపారస్తులు నకిలీ విత్త నాలను అంటగడుతున్నారు. అతి తక్కువ ధరకు అంటూ, పంట దిగుబడి వచ్చిన తర్వా త డబ్బులు ఇవ్వండి అంటూ, కిస్తుల రూపంలో, వాయిదా ప ద్ధతి లో, ఎలాంటి వడ్డీ లేకుం డా ఇవ్వాలని అంటూ ఇలా అ నేక రకాలుగా రైతులను మభ్య పెట్టి నకిలీ విత్తనాలను అంట గడుతున్నారు. విచ్చలవిడిగా సాగుతున్న ఈ నకిలీ విత్తనాల వ్యాపారంను అధికారులు, పో లీసులు పట్టించుకున్న దాఖ లాలు అంతగా కనిపించడం లేదు. ఫిర్యాదులు చేస్తే వెళ్తామ ని అధికారులు, పోలీసులు, దాటవేస్తున్నారు తప్ప ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఈ నకిలీ విత్తనాల గుట్టు రట్టును విప్ప లేక పోతున్నారు. ఈ నకిలీ వి త్తనాల వ్యాపారంపై అధికార యంత్రాంగం, పోలీసులు పట్టిం చు కోలేక పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్త మవుతు న్నాయి. ముందుగానే వ్యాపార స్తులు, పోలీసులు అధికారుల తో మీ లాకత్ అయ్యారనే ఆ రోపణలు గుప్పు మంటున్నా యి. నకిలీ విత్తనాలను చాక చక్యంగా వ్యాపారస్తులు విక్ర యిస్తున్నట్లు తెలుస్తోంది. మే లు రకమైన విత్తనాల కంపెనీల ముసుగులో ఈ నకిలీ విత్తనా లను విక్రయిస్తున్నట్లు తెలు స్తోంది. మేలు రకమైన విత్తనా ల ప్యాకెట్లలో ఈ నకిలీ విత్తనా లు నింపి రైతులకు మేలు రకం విత్తనాలంటూ అంట గడుతు న్నట్లు తెలుస్తోంది. ఆదిలాబా ద్ జిల్లాలో ఆదివాసి గిరిజను లు అనేక మంది షావుకారుల, విత్తన దుకాణదారులు పై ఆ ధారపడి పంటలను సాగు చే స్తున్నారు. దీనిని ఆసరాగా చే సుకుని అమాయక గిరిజనుల కు ఈ నకిలీ విత్తనాలను అం టగడుతున్నారు ఈ మధ్యకా లంలో రాష్ట్ర ప్రభుత్వం అటవీ హక్కు పత్రాలు ఇవ్వడం వల్ల అదిలాబాద్ జిల్లాలో సాగు విస్తీర్ణం ఘన నీ యంగా పెరి గింది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో పత్తి, సోయా, జొన్న, మొక్కజొన్న, వరి, కంది, పెస రి, మినుము, తదితర పంటల సాగు కు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రా రంభం కావడం వల్ల రైతులు వి త్తనాలు విత్తేందుకు సిద్ద మవు తున్నారు. రైతుల ఆత్రుతను ఆసరాగా చేసుకుని వ్యాపా రస్తులు గ్రామీణ ప్రాంతాలలో పాగా వేసి బ్రోకర్లను, ఏజెంట్ల ను ఏర్పాటు చేసుకొని ఈ నకి లీ విత్తనాల వ్యాపారం విచ్చల విడిగా కొనసాగిస్తున్నారు. ఈ నకిలీ విత్తనాలతో వ్యాపారు లు లక్షలాది రూపాయలు వెన కేసుకుంటున్నారు. రైతులను మాత్రం నిండు గా ముంచు తు న్నారు. ఈ ఏడాది సాగు విస్తీ ర్ణం పెరగడం వల్ల వ్యాపారులు కూడా విచ్చలవిడిగా పెరిగి పో యారు. ప్రతి గ్రామంలో విత్తన వ్యాపారులు వెలిశారు. మండ ల కేంద్రాలలో అడుగడుగు నా, రెట్టింపు షాపులను తెరిచి విత్త నాల వ్యాపారం సాగి స్తున్నా రు. తక్కువ కాలంలో ఎక్కువ సంపాదించే లక్ష్యంతో వ్యాపా రులు విచ్చలవిడిగా దండుకుం టున్నారు. ఈ విత్తనాలు విక్ర యం కేవలం ఈ రెండు మూ డు నెలలు మాత్రమే సాగుతుం ది. ఈ తక్కువ వ్యవధిలోనే సంవత్సర ఖర్చులు రైతుల నుంచి తీయాలనే పట్టుదలతో నకిలీ విత్తనాలను విక్రయిస్తు న్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాక ముందు అధికారులు, పో లీసులు హడలెత్తిస్తున్నారు. నకిలీ విత్తనాలు విక్ర యించవ ద్దంటూ పెద్ద ఎత్తున ప్రచార ఆ ర్భాటాలు ప్రొగించారు. కానీ ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం తో వ్యాపారులు నకిలీ విత్తనా లను రైతులకు అంటగడుతు న్నా పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు. అధికారు లు పోలీసులు పత్తా లేకుండా పోయారు. ఒక్క దుకాణము ను కూడా తనిఖీ చేసిన దాఖ లాలు లేవు. అంటే మొదట్లో హడావుడి చేసిన అధికారులు ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడం తో ఏమాత్రం పట్టించు కోక పోవడం తో పలు అనుమానా లు వ్యక్త మవుతున్నాయి. ఇకనైనా విచ్చలవిడిగా సాగు తున్న ఈ నకిలీ విత్తనాల వ్యా పారం పై ప్రత్యేక నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఇచ్చోడ మండలంలో నకిలీ విత్తనాలు పట్టివేత

### ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో నకిలీ విత్తనాల కలకలం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరేస్ట్

**ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలోని ఇచ్చో డ మండలంలోని నకిలీ విత్త నాలు విక్రయిస్తున్న ట్లు వచ్చిన సమాచారం మేరకు శనివారం మండల టాస్క్ ఎక్స్ టీమ్ ఇ చ్చోడు, విశ్వసనీయ సమాచా రం మెరకు నకిలి విత్తనాలు అ ముతున్నారు అనే సమాచారం తో ఇస్లాంనగర్ గ్రామం లో జా దవ్ గజానంద్ అను వ్యక్తి నకి లీ విత్తనాలు కలిగి ఉన్నడని చేతుకగా అయన ఇంటివద్ద (0 9) నకిలి విత్తన ప్యాకెట్లు (%ఱ శ్రీఖశ్రీవ% తి54) దొరి కినాయి. ఇం కా ఎవరెవరికి ఈ నకిలి విత్త నాలు అమ్మినారు. అని విచార ణ చేయగా కాకసన్నూర్ గ్రా మంనకు చెందిన ఇద్దరు వ్య క్తులకు మొత్తం 18 ప్యాకెట్లు అమ్మినట్లు అంగీకరించాడు. గ్రామంలో మండల టాస్క్ ఫో ర్స్ టీం కొకసన్నూర్ విచారణ చేయగా కాండ్ల శివకుమార్ వ ద్ద 16 ప్యాకెట్లు, (విక్రాంతి) లో టపెల్లి రవిందర్ వద్ద 12 ప్యాకె ట్లు లభించాయి. ఈ మొత్తం 27 ప్యాకెట్లును స్వాదిన పరు చుకొని జాదవ్ గజానంద్ ను విచారించగా ఆడావ్ రవికాంత్ గ్రామం మ్యొన్క్రా(బి) మహారాష్ట్ర నుంచి వీటిని జాదవ్ గజానం ద్ ద్వారా అమాయక రైతులకు అమ్ముతున్నట్లు గుర్తించడ మైఃది. తదుపరి అడవ రవికాం త్ పరారీలో ఉన్నాడు. అతని ని విచారిస్తే మరిన్ని వివరాలు బయటకొస్తాయి. ఈ మేరకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో వీరి పైన కేసు నమోదు చేసి దర్యా ప్తు జరుపుతున్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న గజానంద్ నాయక్

**నార్నూర్ మే 24(ప్రజా జ్యోతి)** మండల కేంద్రానికి చెందిన సింధే సతీష్ వివాహ వేడుకలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శ బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరామ్ జాదవ్ జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తం బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్ మాజీ జెడ్పిటిసి బిర్జులల్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతరావు ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే చోహన్ యశ్వంత్ రావు పిసా చైర్మన్ సికిందర్ రాథోడ్, డైరెక్టర్ దుర్గే కాంతారావు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, సయ్యద్ ఖాసీం, చంద్రశేఖర్ లోకండే ఫిరోజ్ ఖాన్ సుల్తాన్ ఖాన్ భానుదాస్ దిగంబర్ గాయాక్వాడ్ కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.



## దళితరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

**నార్నూర్ మే 24(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మహనీయుల జయంతి సందర్భంగా లిదళితరత్న అవార్డు పొంది కోర్రల మహేందర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ సత్తార్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో మరింత ఎత్తుకు ఎదగాలని కోరుకున్నారు. ఆయనతో పాటు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, హరిచంద్ టీచర్, హెల్త్ సూపర్ వైజర్ సంజయ్ ఆడే, అశోక్ రాథోడ్, అయ్యూబ్ తదితరులున్నారు.

### పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అటవీ శాఖ,

# సమీక్ష సమావేశం

### మంత్రి సురేఖ సీతక్కతలతో పాల్గొన్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి మే 24( ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వ సచివాలయం హైదరాబాద్లో జరిగిన ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లోని పంచాయతీరాజ్, ఆర్%ь%బీ శాఖల మౌలిక సదుపాయాల పనులకు అటవీ శాఖ అనుమతుల జాప్యం తలెత్తుతోంది. ఈ సమస్యకు పరిష్కారం చూపేందుకు శనివారం హైదరాబాద్ సచివాలయంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ భేటీలో అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, సీసీఎఫ్‌లు, డీఎఫ్ఓలు, ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు పటేల్, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్‌లు మాట్లాడారు. అటవీ అనుమతులు ఆలస్యమవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. అధికారుల నివేదికలు, ప్రజాప్రతినిధుల సూచనలు పరిగణనలోకి తీసుకున్న మంత్రులు, సమస్యను త్వరగా పరిష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని నిర్ణయించారు.



## వైభవంగా నూతన ద్వజస్తంభ ప్రతిష్టాపన ప్రయుక్త మండల పూజ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే24, ( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా లో గల వెంగ్వాపేట్ గ్రామంలో గత మాసంలో నూతనంగా ప్రతిష్ఠించిన గంగమ్మ తల్లి సహిత శివ పంచాయతన ఆలయంలో ఈరోజు వైభవంగా ద్వజస్థంభ ప్రతిష్టాపన మరియు నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41రోజులు అయిన సందర్భంగా మండలపూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్మల్ కు చెందిన ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ మరియు ఆయన పరివారం చే ఈ కార్యక్రమం జరిగిందని ఆలయ కమీటి తెలిపింది. దీనిలో ఒకరోజు ముందు సాయంత్రం గణపతి పూజ, అఖండ జ్యోతి ప్రజ్వలన ,పుణ్యాఃవాచనం ,నవగ్రహ ,గౌరీ పూజ ,సర్వతోభద్ర మండల ,సర్వ దేవతా మండల ఆరాధన మరియు ముందుగా కర్రద్వజం అలాగే రజత ద్వజం ,ద్వజయంత్రం నకు ఆదివాసాలు నిర్వహించి అనంతరం శిలాద్వజ స్థంభం నకు ఉపాచారాలన్నీ నిర్వహించినామని యాజ్ఞీకులు ఆచార్య కళ్యాణ్ తెలిపారు ,తర్వాత చండీ ,సహిత రుద్ర యాగం ,స్థాపిత దేవతా హవనం స్థాపిత దేవతా మూలమంత్ర హెూమం నిర్వహించి ముందుగా ఆలయ శిఖర ప్రతిష్ట అనంతరం ద్వజస్థంభ ప్రతిష్ట చేసి వెటనే ఆలయ నూతన శిఖరానికి మహాకుంభాభిశఖం జరిపినామని ఆయన తెలిపారు. ఈ వైదిక కార్యక్రమంలో రుత్వికులుగా సోన్ కు చెందిన కట్టె కళ్యాణ్., మణికంఠ శర్మ , ఇమ్మడి సంతోష్ కుమార్ ,శ్రీ కాంత్ రామానుజ దాసన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమీటీ సభ్యులైన గాడి నాగ భూషణ్ ,రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామాల్లో అభివృద్ధి పనులకు అటవీ అనుమతులు బ్రేక్

### గ్రామాలలో కొంటుపడుతున్న అభివృద్ధి

### ఆందోళన వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు

### త్వరలో పరిష్కరిస్తామని మంత్రుల హామీ

**ఆదిలాబాద్ బ్యూరో మే 24, (ప్రజా జ్యోతి)** వారముల గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి పనుల కు అటవీశాఖ బ్రేకులు వేస్తోం దని త్వరగా అటవీశాఖ అను మతులు ఇప్పించి అటవీ ఇ బ్బందులు తొలగించి అభివృద్ధి పనులకు అవకాశం కల్పించా లని పలువురు ఎమ్మెల్యేలు డి మాండ్ చేశారు.అటవీ సమ స్యల, పర్యావరణం, అడవు లు, శాస్త్ర %ь% సాంకేతిక విజ్ఞా నం (ఎఫ్ ఓ ఆర్.) విభాగం పై పిఆర్%ь%ఆర్డి, మహిళా %ь% శిశు సంక్షేమ శాఖ మంత్రితో కలిసి, పూర్వ వరంగల్ , ఆదిలాబాద్ జిల్లాల అన్ని ఎమ్మెల్యేలు,జిల్లా కలెక్టర్లు %ь% ఆర్%ь%బి అధికారు లు %ь% పంచాయతీరాజ్ అధి కారులతో అటవీ సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి న వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ వీ డియో కాన్ఫరెన్స్ హల్ నుండి పాల్గొన్నారు.ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల లో పంచాయతీ, ఆర్



అండ్ బీ, మౌలిక వసతుల కల్పన సంబంధిత పనులకు అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేం దుకు రాష్ట్ర అటవీ శాఖ మం త్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వ ర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. హా జరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రి న్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీ మ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ, ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరి ధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటి డిఏ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎ మ్మెల్యేలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అని ల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠ ల్ తదితరులు జిల్లాలో అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రస్తావించారు. గిరిజన ప్రాం తాలలో అభివృద్ధికి అటవీ శా ఖా అడ్డు పడుతుంద ని ఆం దోళన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా అటవీ అనుమతు లు రాకపోవడం వల్ల అభివృద్ధి పనులు ఆలస్యం అవుతున్నా యని ప్రజాప్రతినిధులు తెలిపా రు. అధికారుల నివేదికలు, ప్ర జాప్రతినిధుల సూచనలు పరి గణనలోకి తీసుకున్న మంత్రు లు, సమస్యను త్వరగా పరి ష్కరించి అభివృద్ధి పనులను ప్రారంభించేల చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. శాఖల మధ్య సమన్వయంతో పనుల వేగాన్ని పెంచాలని సూ చించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఆదిలాబాద్ నుండి ఇంద్రవెల్లి రోడ్డు, ఇంద్రవె ల్లి మండలం ముత్నూర్ నుం డి సిరికొండ మండలం వాయి పేట్ రోడ్డుకు పెండింగ్‌లో ఉన్న అటవీ అనుమతులను ప్రాస్తా వించారు. ఆదిలాబాద్ జిల్లా లో ఇందిరా సౌర గిరి జల వికా సం అమలును కలెక్టర్ సమీక్షిం చారు.